RNI NO.TELTEL/2023/90455

TV 4 తెలుగు
రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

# మన ప్రజా ప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక : 101 సోమవారం ఫిబ్రవరి2 2025, పేజీలు - 4 వేల:2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# సూర్యాపేట లో జోరు గా రిజిస్ట్రేషన్ ల దందా ..!

**-సూర్యాపేట లో రిజిస్ట్రేషన్ అంటే చాలా ఖరిదైనా పని...?**
**- ఏ భూమికీ ఐనా రిజిస్ట్రేషన్ తథ్యం ..!**
**-సీలింగ్, అసైండ్ ల్యాండ్ అంటూ ఏ భూమి ఐనా రిజిస్ట్రేషన్ ..?**
**-ఎన్నో అక్రమ రిజిస్ట్రేషన్ లకు అడ్డాగా సూర్యాపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ..?**
**- డాక్యుమెంట్ రైటర్ల చేతిలో సబ్ రిజిస్టర్ ..?**
**-వసూళ్లకు అడ్డగా మారిన సూర్యాపేట రిజిస్ట్రేషన్ కార్యాలయం..?**
**-పూర్తి ఆదారాలతో " మన ప్రజా ప్రతినిధి దినపత్రిక" లో వరుస సంచలనాత్మక కథనాలు**




స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం 2 పిబ్రవరి : రిజిస్ట్రేషన్ శాఖ రోత పుట్టించే శాఖగా తయారైంది. అక్కడ అంతా డాక్యుమెంట్ రైటర్లదే హవా వారు ఎంత చెబితే అంత నడవడాల్సిందే కాదు అని నేరుగా వెళితే అంతే గతి ఆ పని కాదు కథ ఏ పని కాకుండ అవ్వకుండా చెయ్యడమే అధికారులు తీరు. వివరాల్లోకెళ్తే సూర్యాపేట సబ్ రిజిస్టార్ కార్యాలయం వసూళ్లకు అడ్డాగా మారింది. అధికారుల నుంచి కిందిస్థాయి ఉద్యోగుల వరకు తిలా పాపం తలా పిడికెడు అనేలా వ్యవహరిస్తున్నారు. సూటు బూటు వేసుకునే వారికి ఒక రేటు, పంచ కట్టు అమాయకులకు ఒక రెటులా వ్యవహరిస్తున్నారు. సూటు బూటు వేసుకొని ఎవరైనా కార్యాలయానికి వస్తే ఆ కార్యాలయ సిబ్బంది చేసే మర్యాదలు చూస్తే మతి పోవాల్సిందే. అక్కడ అంతా డాక్యుమెంట్ రైటర్లు పెట్టిన రేటుకే కట్టుబడి వుండాల్సిందే. డాక్యుమెంట్ రైటర్లు నుంచి ఒక డాక్యుమెంట్ సబ్ రిజిస్ట్రార్ చేతికి చేరింది అంటే ఆ డాక్యుమెంట్ వాస్తవమా? కాద? అనేది కూడ చూడరు ఫటా ఫట్ పని జరిగిపోతుంది. కార్యాలయం మాటున దుకాణాలతో కల కల




లాడుతూ ఆన్లైన్ లొసుగుల తో వివాదం ఉంటే ఓ రేటు లేకుంటే మరో రేటు బహిరంగంగానే ఫిక్స్ చేసుకుంటూ పని చేస్తుంటారు. ఇదంతా ఇలా వుంటే సబ్ రిజిస్ట్రార్ ఓ రూల్ కూడ పెట్టుకున్నారు అని బహిరంగ చర్చించుకోవడం అక్కడ విశేషం. సబ్ రిజిస్టర్ పెట్టుకున్న సొంత రూల్స్ తెలవక నేరుగా పేపర్స్ తీసుకొని వెళితే మరి తిప్పలు తప్పవు . కార్యాలయంలో అంతా అవినీతే ? కార్యాలయం సిబ్బంది సైతం భారీగా చేతివాటం చూపించడం అంతా మా ఇష్టం అన్న వ్యవధిలో ఇంత అవినీతి నడుస్తున్న కూడ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేపడుతున్నారు. ప్రజలు తమ భూ స్థలాన్ని వ్యవస్థలో అత్యంత పటిష్టమైన స్థిరాస్తి భద్రత కోసం ఏర్పాటు చేయబడిన విధానం రిజిస్ట్రేషన్ విధానం. ఈ రిజిస్ట్రేషన్ విధానంలో ఓ వ్యక్తి తనకంటూ వున్న సొంత అస్తిని ప్రభుత్వ రాజముద్రతో సగర్వంగా తనదంటూ చెప్పుకునేందుకు చేయబడిన ఈ రిజిస్ట్రేషన్ విధానంలో తన భూమి రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తూ ఈ భూమి నాది అంటూ రిస్జిస్ట్రేషన్ కొరకు వస్తె ఇది లేదు అది లేదు అంటూ చిరాకు పడుతుంటారు. ముడుపులు చెల్లించినట్లయితే ఒకలాగా లేనిచో మరోలాగా వ్యవహరించడం ఇక్కడ విశేషం. అది ఏమి తెలవని అభాగ్యులు వారి చెప్పే ప్రాసెస్ తెలవదు అంటు మబ్బుగా చూసి అయ్యా మీరు ఏం అయినా చేయండి అన్నది మొదలు ప్రభుత్వానికి సంబంధించిన పలు పన్నులు చెల్లించినప్పటికీ డాక్యుమెంట్ చార్జెస్ అని అది తక్కువ అయింది ఇది తక్కువ అయింది అని ముచ్చేమటలు పెట్టిస్తారు. నిస్సహాయతలో వున్న ఆ బాధితులు తప్పక కార్యాలయ సిబ్బందికి సైతం ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి. అదే ఎవరైనా వెంచర్ యజమాని వస్తే మాత్రం గంటలు గంటలుగా కూర్చో పెట్టుకొని పనులు చక చక చేసి తనదేనంటూ చేసి పంపుతారు. రాజ్యాంగంలో అందరూ సమానులే అని మరి ఇంకెప్పుడు గుర్తిస్తారో. రిజిస్ట్రేషన్ శాఖకి రోత పుట్టిస్తున్నారని, ప్రభుత్వానికి తలంపులు తెచ్చేలా సూర్యాపేట సబ్ రిజిస్టర్ కార్యాలయం వసూళ్లు దందా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ( వేచి చూడండి మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఎపిసోడ్ 2 లో అక్రమవసూళ్ళ వివరాలు త్వరలో మీ ముందుకు )

# లక్షల్లో జీతం ఆపై అక్రమ వసూళ్లు..?

**వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ లో 500 కొడితేనే రైట్ టు రైట్ లేదా లారీ డ్రైవర్లకి తప్పని తిప్పలు ...?**
**వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ అధికారులకి ఎందుకు ఇంత స్వేచ్ఛ ... లక్షల్లో జీతం ఆపై అక్రమ వసూళ్లు..?**
**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిఘా వ్యవస్థ నిద్రపోతుంది అని బహిరంగంగానే తెలుగు రాష్ట్రాల లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు ...?**
**వాహనదారులను జలగల్లా పిలుస్తున్న వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ సిబ్బంది ...?**
**తిలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ అక్రమ వసూళ్లలో రాష్ట్ర స్థాయి రవాణా శాఖ అధికారులకు సైతం వాటాలు ఉన్నట్లు గుసగుసలు...?**




స్టేట్ బ్యూరో ఫిబ్రవరి 2 (మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక) :వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ లో 500 కొడితేనే రైట్ టు రైట్ లేదా లారీ డ్రైవర్లకి తప్పని తిప్పలు .ఆమ్యామ్యాలా మత్తులో జోగుతున్న ఆర్టిఏ సిబ్బంది లక్షల్లో జీతం ఆ పై అక్రమ వసూళ్లు తిలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ అక్రమ వసూళ్లలో రాష్ట్ర స్థాయి రవాణా శాఖ అధికారులకు సైతం వాటాలు ఉన్నట్లు గుసగుసలు. పైసా వసూల్...? దారిదోపిడి దొంగలను తలపిస్తున్న డబ్బులు వసూలు చేసేందుకు తమకు ఏదో ఉద్యోగం ఇచ్చినట్లుగా వ్యవహరిస్తున్న చెక్ పోస్ట్ అధికారులు తీరు అడ్డగోలుగా వాహన యజమానుల వద్ద దారిదోపిడికి పాల్పడుతున్న చెక్ పోస్ట్ అధికారుల ఉదంతమిది అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన వారే అవినీతి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని కాపాడుతున్న వైనమిది ఏకంగా జాతీయ రహదారి పక్కనే. ఈ రకంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కనీసం అటువైపు కన్నెత్తి చూడని సంబంధిత ఉన్నతాధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి నిబంధనలు పాటించని వారి నుంచి



జరిమానా వసూలు చేసే ప్రభుత్వ ఖజానాకి జమ చేయాల్సిన అధికారులు తమ జేబులు నింపుకుంటున్న తీరు చర్చనీయాంశంగా మారింది తిలపాపం తలా పిడికెడు అన్నట్లుగా అక్రమంగా దండుకుంటున్న వాటిలో కొంత బాగాన్ని ఉన్నతాధికారులకు సైతం చేరవేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం . ఇప్పటికైనా వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ అక్రమవసూళ్లపై నిఘా వ్యవస్థ సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే వాంకిడి ఆర్టిఏ చెక్పోస్ట్ పై ఏసీబీ విజిలెన్స్ అధికారుల నిగా పెట్టి ఈ అక్రమవసూళ్ళకి పాల్పడుతున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలుగు రాష్ట్రాల ఇటు మహారాష్ట్ర లారీ డ్రైవర్లు కోరుతున్నారు